# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 351 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 8-2 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## మహారాష్ట్రలో 39 లక్షల ఓట్లు ఎక్కడివి?

- భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్ర
- అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోం
- ప్రతిపక్ష నేత రాహుల్ గాందీ

న్యూఢిల్లీ
మహారాష్ట్ర ఎన్నికల్లో కేవలం ఐదు నెలల్లోనే 39 లక్షల ఓట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలప్పుడు లేని ఆ ఓట్లు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలప్పుడు జాబితాల్లోకి -మిగతా 2 లో



# క్యాబినెట్ విస్తరణ లేనట్టే.!

**అధిష్టానానిదే నిర్ణయం**

- నాకు, రాహుల్‌గాంధీకి మధ్య గ్యాప్ లేదు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- టీ కాంగ్రెస్ నేతలతో కేసీ వేణుగోపాల్ చర్చలు

హైదరాబాద్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మంత్రి వర్గంలో ఎవరెవరుండాలో అధిష్టానానిదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం అక్కడి మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పలు అంశాలపై మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ కోసం తాను -మిగతా 2 లో



## రెపోరేటును తగ్గించిన ఆర్బీఐ

- ఎట్టకేలకు పావు శాతం వడ్డీ కోత
- ఐదేండ్లలో తొలిసారి ముగిసిన ఎంపీసీ భేటీ
- 6.4 శాతం వృద్ధి అంచనా
- నూతన గవర్నర్ సంజరు మల్హోత్రా వెల్లడి

ముంబయి
అధిక వడ్డీ రేట్లతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న రుణగ్రహీతలకు ఆర్బీఐ స్వల్ప ఊరట కల్పించింది. ఐదేండ్లలో తొలిసారి కీలక వడ్డీ రేటును పావు శాతం తగ్గించింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) శుక్రవారం -మిగతా 2 లో



## ఎలక్ట్రిక్ బస్సులపై దుష్ప్రచారం నమ్మొద్దు

- డిపోల ప్రయివేటీకరణ అబద్ధం
- ఒక్క ఉద్యోగిని కూడా తొలగించం
- జీసీసీ పద్ధతిలోనే సంస్థలోకి ఎలక్ట్రిక్ బస్సులు
- టీజీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ స్పష్టీకరణ

హైదరాబాద్
సంస్థలో కొత్తగా ప్రవేశపెడుతున్న పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగానే డిపోల ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. ఈ ప్రచారాన్ని అస్సలు నమ్మొద్దనీ, ఎలక్ట్రిక్ బస్సులతో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితే ఉండదని తేల్చిచెప్పారు.
-మిగతా 2 లో



## మోడీ అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు

- ఫిబ్రవరి 12-13 తేదీలలో ప్రధాని అమెరికాలో పర్యటణ

న్యూఢిల్లీ
ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఫిబ్రవరి 12-13 తేదీలలో ప్రధాని అమెరికాలో పర్యటించనున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రకటించింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఫిబ్రవరి 12న ప్రధాని
-మిగతా 2 లో

# మళ్లీ కన్నీరు పెడుతున్న తెలంగాణ పల్లె

**కాంగ్రెస్ ప్రజాపాలన ప్రజలను వేధించే పాలన**

- ఢిల్లీ బాసులు, గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు
- పేద విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై దృష్టి పెట్టాలి
- అమెరికాలో కేఐబీసీ సదస్సుకు కేటీఆర్‌కు ఆహ్వానం
- కలుషితాహారం పెడితే అరెస్టు చేస్తామన్న
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్రంలో కాంగ్రెస్ కొనసాగిస్తున్నది ప్రజాపాలన కాదని, ప్రజలను వేధించే పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇలాకాలోనే బడిపిల్లలు అన్నం దొరక్క పస్తులుండాల్సి వస్తోందన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టే పరిస్థితి లేకుండా పోయిందంటూ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. "పేదల గూళ్ల పైకి బుల్డోజర్లు పంపడంపై ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వ పెట్టడంలో లేదా? అదానీకి రాష్ట్రంలోని -మిగతా 2 లో



## అమెరికా ఆంక్షలకు ఐసీసీ ఖండన

- బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ
- ఐసీసీ ఉద్యోగుల ఆస్తులను స్తంభింపజేస్తు ట్రంప్ ఉత్తర్వులు

వాషింగ్టన్
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా నిలబడాల్సిందిగా అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసీసీ) తన సభ్య దేశాలకు పిలుపిచ్చింది. -మిగతా 2 లో

# తూతూ మంత్రంగా కులగణన

- ముస్లిం బీసీ, హిందూ బీసీ ఏంటి?
- 50% ఇళ్లలో సర్వేనే చేయలేదు
- కేంద్ర మంత్రి : కిషన్‌రెడ్డి

ఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీరు విచారకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 50 శాతం ఇళ్లలో కులగణన చేయలేదని, తూతూ మంత్రంగా సర్వే నిర్వహించారని ఆరోపించారు. ముస్లిం బీసీ, హిందూ బీసీ అని ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. శుక్రవారం నేషనల్ మీడియా సెంటర్‌లో కిషన్‌రెడ్డి -మిగతా 2 లో





## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- ఏడుగురు చొరబాటుదారులు మృతి

పూంచ్
జమ్ముకశ్మీర్‌లోని సరిహద్దు(ఎల్‌వోసీ) వద్ద ఇటీవల భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ జిల్లాలోని క్రిష్ణఘాటి సెక్టార్‌లో జరిగిన ఈ ఎన్ కౌంటర్ లో ఏడుగురు చొరబాటుదారులు హతమయ్యారు. మృతి చెందిన వారిలో -మిగతా 2 లో

# క్యాబినెట్ విస్తరణ లేనట్టే !

(మొదటి తరువాయి)

ఎవరి పేర్లు ప్రతిపాదించడం లేదని తెలిపారు. ప్రభుత్వం, పార్టీ నిర్ణయాలు అధిష్టానం దష్టిలో ఉంటాయని, వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడమంటూ ఉండదని స్పష్టం చేశారు. పీసీసీ కార్యవర్గం కూర్పు ఓ కొలిక్కి వచ్చిందనీ, ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటిస్తామని అన్నారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని సమస్యలకు తనకు ఉన్న అవకాశం మేరకు శాశ్వత పరిష్కారం దిశగా పని చేస్తున్నానని చెప్పారు. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని కుల గణన చేపట్టామని, దీనివల్ల ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కుల గణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారని అన్నారు. బీసీలు పెరిగిన విషయం పాయల్ శంకర్ లెక్కలతో సహా చూసిన తర్వాతే అసెంబ్లీలో ఒప్పుకున్నారని చెప్పారు.

### రాహుల్‌గాంధీకి, నాకు మధ్య గ్యాప్ లేదు

తాను లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం గురించి తెలియని వారు మాట్లాడితే నాకేం సంబంధం అని ప్రశ్నిం చారు. ప్రతి విమర్శకు తాను స్పందించాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

### టీ కాంగ్రెస్ నేతలతో కేసీ వేణుగోపాల్ చర్చలు

తెలంగాణ ముఖ్యనేలతో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ విడి విడిగా చర్చలు జరిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఏఐసీసీ వ్యవ హారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీతో చర్చించారు. అదే విధంగా పీసీసీ కార్యవర్గం కూర్పు మంత్రి వర్గ విస్తరణపై ఆయన నేతల అభిప్రాయాలను సేకరించారు.

### తెలంగాణ కుల గణన దేశానికే ఆదర్శం : ఖర్గే

తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ విజయవంతంగా చేసిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. 50 రోజుల పాటు ఆక్యూరేట్‌గా చేసిన ఈ సర్వే భేషుగ్గా ఉందని ప్రశంసించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని చేసి చూపిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం, పార్టీ నేతలకు అభినందనలు తెలిపారు. శుక్రవారం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్వర్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో మల్లికార్జున ఖర్గేకి కుల గణన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. కుల గణన చేపట్టిన తీరు, ప్రస్తుతం సామాజిక వర్గాల వారీగా తేలిన లెక్కల వివరాలను తెలిపారు. ఈ లెక్కలకు అనుగుణంగా భవిష్యత్‌లో అమలు చేయబోయే రిజర్వేషన్లు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను వివరించారు. వీటితో పాటు మంత్రి వర్గ విస్తరణ, నూతన పీసీసీ కార్యవర్గంపై చర్చించారు. అలాగే రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

### బహిరంగ సభలకు ఆహ్వానం

కుల గణన, ఎస్సీ వర్గీకరణ విజయవంతమైన నేపథ్యంలో రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కుల గణనపై సూర్యాపేటలో, ఎస్సీ వర్గీకరణ అంశంపై గజ్వేల్‌లో బహిరంగ సభలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ రెండు సభలకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానం పలికారు. వీటితో పాటు మండల, జిల్లా స్థాయిలో విజయోత్సవ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా సీఎం, రాష్ట్ర ముఖ్య నేతల ఆహ్వానంపై ఖర్గే సానుకూలంగా స్పందించారని పార్టీ నేతలు పేర్కొన్నారు.

### సుమారు 25 మందితో రాష్ట్ర పీసీసీ కొత్త కార్యవర్గం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కొత్త కార్యవర్గం నియామకం తుది అంకానికి చేరింది. సామాజిక సమతుల్యంతో కూడిన సుమారు 25 మందితో జాబితా సిద్ధం అయినట్లు తెలిసింది. ఇందులో కొత్తగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, 20కి పైగా వైస్ ప్రెసిడెంట్లకు చోటు కల్పించనున్నారు. ఈ జాబితా నేడో, రేపో అధిష్టానం ప్రకటించనున్నట్లు ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. కొత్త కార్యవర్గం కోసం పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర ముఖ్య నేతల నుంచి పలువురి పేర్లను స్వీకరించారు. ఈ జాబితాలోని పేర్లకు పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమోద ముద్ర వేయగానే, పార్టీ కొత్త కార్యవర్గాన్ని ప్రకటిస్తారు. కాగా ఇప్పటి వరకు ఒకే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఉండగా, రాష్ట్ర నేతల సూచనలతో తొలిసారి ఆ సంఖ్యను నాలుగుకు పెంచారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, రెడ్డి, మైనార్టీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వనుంది. అయితే, పీసీసీ చీఫ్ బీసీ సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి బీసీ సామాజిక వర్గం నుంచి ఎవర్నీ తీసుకునే అవకాశం లేదు. అయితే ఈ నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల కోసం, ఆయా సామాజిక వర్గాల నుంచి ముగ్గురు చొప్పున మొత్తం 12 మంది పేర్లను రాష్ట్ర నేతలు అధిష్టానానికి అందజేశారు. దీంతో పాటు మరో 15-20 పేర్లను పార్టీ ఉపాధ్యక్షుల పదవులకు సూచించినట్లు తెలిసింది.

## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

(మొదటి తరువాయి)

ముగ్గురు పాకిస్తాన్ ఆర్మీ జవాన్లే కావడం గమనార్హం. పాకిస్తాన్ బోర్డర్ యాక్షన్ టీమ్ సభ్యులు ఫిబ్రవరి 4 అర్ధరాత్రి సరిహద్దు ద్వారా భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. వీరిని అడ్డుకోవడానికి భారత సైన్యం కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఏడుగురు చొరబాటుదారులు మృతి చెందారు. దీంతో ఫిబ్రవరి5వ తేదీన కాశ్మీర్ లిబరేషన్ డేగా పాకిస్తాన్ జరుపుకుంది. ఈ నేపథ్యంలో అదే రోజు పాక్ ఆర్మీకి చెందిన జవాన్లు భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించడం పట్ల సైన్యం అప్రమత్తమై వారి ప్రయత్నాన్ని అడ్డుకుంది. ఇటీవల జమ్ముకశ్మీర్‌లో వరుస ఘటనల్లో పలువురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు కాల్చి చంపాయి. ఈ ఎన్‌కౌంటర్‌లలో పలువురు జవాన్లు కూడా గాయపడ్డారు.

## తూతూ మంత్రంగా కులగణన

(మొదటి తరువాయి)



విలేకరులతో మాట్లాడారు. ముస్లింల ప్రాపకం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో వారిని బీసీల జాబితాలో చేర్చారని ఆరోపించారు. బీసీలకు అన్యాయం చేసే ఈ నిర్ణయాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోందని తెలిపారు. కులం పేరుతో, మతం పేరుతో ప్రజలను విభజించి రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఆ పార్టీకి, రాహుల్ గాంధీకి ఇది అలవాటుగా మారిందని విమర్శించారు. అంతకుముందు బొగ్గు శాఖ పురోగతిపై కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 2047 వికసిత్ భారత్ లక్ష్యాల్లో బొగ్గు రంగం కీలకమన్నారు. ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో, వినియోగంలోనూ భారత్ రెండో స్థానంలో ఉందని, బొగ్గు నిల్వల్లో ప్రపంచంలో 5వ స్థానంలో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గని గెవరా మన దేశంలోనే ఉందన్నారు. ఇక కోల్ ఇండియా సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని పేర్కొన్నారు. భారతదేశంలో బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి జరుగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో వివిధ రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చామని, పారదర్శకంగా కోల్ బ్లాక్స్ వేలం, కమర్షియల్ కోల్ మైనింగ్, పాలసీ రిఫార్మ్స్, కోల్ గ్యాసిఫికేషన్, టెక్నాలజీ వంటి వినియోగం పెరిగిందని తెలిపారు. దీంతో మన బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని, 2023-24లో 998 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని వివరించారు. 2014లో విద్యుదుత్పత్తి సంస్థల వద్ద కేవలం 4 రోజులకు సరిపడే బొగ్గు నిల్వలు మాత్రమే ఉండేవని, ఎన్డీయే సర్కారు తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా.. 21 రోజులకు సరిపడే నిల్వలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

## మోడీ అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు

(మొదటి తరువాయి)

అమెరికా వెళ్లనున్నారని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ కానున్నారని తెలిపింది. ప్రధాని పర్యటన భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. అమెరికా పర్యటనకు ముందు, ప్రధాని మోడీ ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 10-12 వరకు ఫ్రాన్స్‌లో నిర్వహించే ఎఐ యాక్షన్ సమ్మిట్‌కు ఆదేశ అధ్యక్షుడు మాక్రాన్‌తో పాటు సహ అధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. దక్షిణ ఫ్రాన్స్‌లోని కాడరాచెలో నిర్వహిస్తున్న అతిపెద్ద ప్రయోగం 'ఇంటర్నేషనల్ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్ (ఐటిఇఆర్)'ను సందర్శించనున్నారు. ఈ ప్రయోగంలో భారత్ భాగస్వామిగా ఉంది.

## ఎలక్ట్రిక్ బస్సులపై దుష్ప్రచారం నమ్మొద్దు

(మొదటి తరువాయి)

ప్రజలు ఉన్నంత కాలం ఆర్టీసీ ఉంటుందని, ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో ఉద్యోగులకు అపోహ, ఆందోళన అవసరం లేదన్నారు. శుక్రవారంనాడాయన బస్‌భవన్ నుంచి వర్చువల్‌లో రెండు విడతలుగా క్షేత్రస్థాయి ఉద్యోగులు, అధికారులతో సమావేశమయ్యారు. సంస్థ పనితీరు, సంక్రాంతి ఆపరేషన్స్, ఉద్యోగుల సంక్షేమం, మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా సౌకర్య పథకం అమలు, తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కొందరు ఉద్యోగులు ఎలక్ట్రిక్ బస్సులు, ప్రయివేటీకరణ అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రజలకు కాలుష్యరహిత రవాణా సదుపాయంతో సాంకేతికతను అందుబాటులోకి తెస్తూ, పర్యావరణహితమైన 40 ఎలక్ట్రిక్ బస్సులను 2019లో ఆర్టీసీలో ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) పాలసీ ప్రకారమే గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) పద్ధతిన ఈ బస్సులను ఆర్టీసీ సమకూర్చుకుంటున్నదని వివరించారు. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా సంస్థ ఆధ్వర్యంలోనే జరుగుతుందనీ, దీనిలో ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేదన్నారు.

## అమెరికా ఆంక్షలకు ఐసీసీ ఖండన

(మొదటి తరువాయి)

తమ స్వతంత్ర, నిష్పాక్షిక జ్యుడీషియల్ కార్యకలాపాలకు హాని కలిగించాలన్నదే ఈ చర్యల ఉద్దేశ్యమని విమర్శించింది. ఐసిసిపై ఆంక్షలు విధిస్తూ అమెరికా తీసుకున్న చర్యను శుక్రవారం ఖండించింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు ఐసీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. న్యాయం కసం, ప్రాథమిక మానవ హక్కుల పరిరక్షణ కోసం సమైక్యంగా నిలబడాల్సిందిగా 125 సభ్య దేశాలకు, పౌర సమాజ సంస్థలకు, అన్ని దేశాలకు పిలుపిచ్చింది. మానవ హక్కుల గ్రూపులు అమెరికా నిర్ణయాన్ని ఖండించాయి. సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్న వారికి ఈ ఆంక్షలను ఒక బహుమతిగా అందించారంటూ విమర్శించాయి. అమెరికా, దాని మిత్రపక్షం ఇజ్రాయిల్‌ను లక్ష్యంగా చేసుకుని నిరాధారమైన దర్యాప్తులు చేపడుతున్నారంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గురువారం ఆంక్షలు విధించారు.

## మళ్లీ కన్నీరు పెడుతున్న తెలంగాణ పల్లె

(మొదటి తరువాయి)

వనరులు దోచి పెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా? అమృత్ స్కీంను బామ్మర్దికి అప్పనంగా కట్టబెట్టడంలో ఉన్న తెలివి.. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంపై ఉన్న శ్రద్ధ.. భవిష్యత్తు భారతావనికి వారసులైన పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఢిల్లీ బాసులు.. గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదని, ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ 420 అబద్ధపు హామీలు, 420 రోజుల చేతకాని పాలన.. ప్రజలకు శాపంగా మారిందని, 420 మంది రైతన్నలు ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. అసమర్థులు అధికార పీఠమెక్కి.. అన్నదాతలను బలిపీఠం ఎక్కిస్తున్నారని ఆరోపించారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్ల.. తెలంగాణ పల్లె మళ్లీ కన్నీరు పెడుతోందని పేర్కొన్నారు.

### బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాలకు అన్యాయం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. దీనిని బీఆర్ఎస్ తరఫున క్షేత్రస్థాయిలో ఎండగడతామని, ఇందుకు సంబంధించి కార్యాచరణకు సిద్ధమవుతున్నామని చెప్పారు. శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసంలో ఆ పార్టీ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల్లాగే బీసీలకు ఇచ్చిన హామీలు కూడా డొల్ల అనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఉద్దేశపూర్వకంగానే బీసీ వర్గాల సంఖ్యను ప్రభుత్వం భారీగా తగ్గించి చూపించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నేతలు మధుసూదనాచారి, గంగుల కమలాకర్, జోగు రామన్న సహా బీసీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. అమెరికాలో ఏప్రిల్ 19న జరగనున్న కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025కు హాజరు కావాల్సిందిగా కేటీఆర్‌ను కెఐబీసీ ఆహ్వానించింది. ఇవాన్‌స్టన్‌లోని ప్రతిష్ఠాత్మక నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీలో నిర్వహించే ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించాలని కెఐబీసీ ఉపాధ్యక్షుడు చెనాక్షా గోరంట్ల శుక్రవారం ఓ లేఖ ద్వారా కోరారు.

## రెపోరేటును తగ్గించిన ఆర్బీఐ

(మొదటి తరువాయి)

ముగిసింది. గతేడాది డిసెంబర్‌లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజయ్ మల్హోత్రా ఆధ్వర్యంలో జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25 శాతంగా ప్రకటించారు. చివరి సారిగా 2020 మేలో ఆర్‌బిఐ వడ్డీ రేట్లను తగ్గించింది. ఆ తర్వాత క్రమంగా 2.50 శాతం మేర పెంచి 6.5 శాతానికి చేర్చింది. గడిచిన రెండేండ్ల నుంచి లేదా వరుసగా 11 ఎంపిసి భేటీల్లోనూ యథాతథంగా ప్రకటించింది. పెరిగిన వడ్డీ రేట్లతో రుణ గ్రహీతలపై తీవ్ర భారం పడుతోంది. అధిక వడ్డీ రేట్లు, జీఎస్టీ పన్నులు, ఆదాయపు పన్నులు, హెచ్చు ధరల భారాలతో ప్రజల కొనుగోలుశక్తి హరించుకుపోయింది. దీంతో మార్కెట్‌లో వినిమయం పడిపోవడంతో.. కార్పొరేట్ల ఆదాయాలపైనా తీవ్ర ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే పారిశ్రామిక వర్గాలు ప్రభుత్వంపై తెచ్చిన ఒత్తిడితోనే ఇటీవల ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచినట్టు రిపోర్టులు వచ్చాయి. తాజాగా వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా మార్కెట్‌లో నగదు ప్రవాహం పెరిగి.. సరుకులకు, రుణాలకు డిమాండ్ పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు ఆశతో ఉన్నాయి.

### జీడీపీ 6.4 శాతం ఉండొచ్చు

ఆర్బీఐ తాజా ఎంపీసీ భేటీలో రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించినట్టు మీడియాతో గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గనుందన్నారు. చివరి సారిగా కరోనా పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, దేశీయంగా ద్రవ్యోల్బణం ఎగిసిపడటంతో రెండేండ్ల పాటు వడ్డీ రేట్లను క్రమంగా పెంచింది. తాజా తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో భారత జీడీపీ 6.4 శాతంగా ఉండొచ్చని మల్హోత్రా అన్నారు. వచ్చే 2025-26లో 6.7 శాతంగా అంచనా వేశామన్నారు. 2024-25లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 4.8 శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయన్నారు. 2025-26లో ద్రవ్యోల్బణం 4.2 శాతానికి తగ్గొచ్చన్నారు. వాణిజ్య బ్యాంకుల ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. బ్యాంక్‌ల వద్ద సరిపడా ద్రవ్య లభ్యత ఉందన్నారు. దేశంలో సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో వీటిని అరికట్టేందుకు ప్రత్యేకంగా బ్యాంక్.ఇన్ డొమైన్‌ను తీసుకురానున్నట్టు గవర్నర్ తెలిపారు.

## మహారాష్ట్రలో 39 లక్షల ఓట్లు ఎక్కడివి?

(మొదటి తరువాయి)

ఎలా వచ్చాయని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివసేన (ఠాక్రే) నేత సంజయ్ రౌత్, ఎన్‌సీపీ (పవార్) నేత సుప్రియా సూలేతో కలిసి మాట్లాడారు. ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఓటు కోసం నమోదు చేసుకున్న వారి సంఖ్య కంటే ఎక్కువ మందిని ఎన్నికల సంఘం చూపిస్తోందని తెలిపారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయని అన్నారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల తరువాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు మహారాష్ట్రలో కొత్తగా 32 లక్షల మంది ఓటర్లు నమోదు కాగా.. కేవలం ఐదు నెలల్లోనే 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా బ్లాక్‌ని ఓడించడానికే బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు.

## తెలుగు పంచాంగం 7 /2/2025,శుక్రవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:48
సూర్యాస్తమయం: సాయంత్రం 6:11
తిథి:
శుక్ల పక్ష ఏకాదశి
ప్రారంభం: ఫిబ్రవరి 7 రాత్రి 9:26
ముగింపు: ఫిబ్రవరి 8 రాత్రి 8:16
శుక్ల పక్ష ద్వాదశి
ప్రారంభం: ఫిబ్రవరి 8 రాత్రి 8:16
ముగింపు: ఫిబ్రవరి 9 రాత్రి 7:24
నక్షత్రం:
మృగశిర:
ప్రారంభం: ఫిబ్రవరి 7 సాయంత్రం 6:40
ముగింపు: ఫిబ్రవరి 8 సాయంత్రం 6:07
ఆరుద్ర:
ప్రారంభం: ఫిబ్రవరి 8 సాయంత్రం 6:07
ముగింపు: ఫిబ్రవరి 9 సాయంత్రం 5:59
శుభ సమయాలు:
అమృతకాలం:
ఉదయం 10:55 నుండి మధ్యాహ్నం 12:29 వరకు
అభిజిత్ ముహూర్తం:
మధ్యాహ్నం 12:07 నుండి 12:52 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం:
ఉదయం 9:30 నుండి 10:55 వరకు
యమగండం:
మధ్యాహ్నం 1:40 నుండి 3:05 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 6:48 నుండి 7:34 వరకు
ఉదయం 7:34 నుండి 8:20 వరకు
మధ్యాహ్నం 12:52 నుండి 1:38 వరకు
వర్జ్యం:
రాత్రి 8:30 నుండి 10:06 వరకు
పండితుల సూచన:
శనివారం రోజున శని భగవాన్‌ను పూజించడం శుభప్రదం. శని దోష నివారణ కోసం శని మంత్ర పఠనం, శని గ్రహ జపం చేయడం ఉత్తమం

## సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠకు విరాళం అందజేసిన నేనవత్ కిషన్ నాయక్



**హస్తినపురం, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినపురం డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్ కాలనీలో త్వరలో ప్రతిష్ఠించబోయే బంజారాల ఆరాధ్యదైవం విశ్వ గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కోసం భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నేనవత్ కిషన్ నాయక్ ని ఆలయ కమిటీ సభ్యులు కలిసి సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ కోసం సహకరించాలని కోరారు. వెంటనే స్పందించిన నేనవత్ కిషన్ నాయక్ 50 వేల రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వడిత్యవత్ భీంలాల్ నాయక్, రఘు, మోతిలాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**కుటుంబ సమేతంగా ప్రధాని మోదీని కలిసిన అక్కినేని నాగార్జున, అమల, నాగచైతన్య, శోభిత ధూళిపాళ.**

## ఆర్థిక సహాయం అందజేత



**యాచారం,ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
: యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ముమ్మడి శ్రీనివాసాచారి స్వర్గస్తులైనారు. అట్టి కుటుంబాన్ని యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు . వారి కుటుంబ సభ్యులకు తన స్వంత నిధులతో రూ.5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిన్నోల యాదయ్య, కొప్పుల వెంకటేష్ గౌడ్, దర్శనం రాజు, కారింగ శంకర్ ముదిరాజ్, గణేష్ గౌడ్, నర్సింహా, దూసరి శివ కుమార్, డేరంగుల శివ లింగం, మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఇందిరమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీవర్ధన్ రెడ్డి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఢిల్లీలో పార్లమెంట్ భవన్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి శ్రీ గంగాపురం కిషన్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవన్ చాలా అద్భుతంగా ఉందని, భారతీయ సంస్కృతి ఉట్టిపడే విధంగా ఉందని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.

# క్రమశిక్షణ ప్రతి ఒక్కరిని ఉన్నత స్థితికి చేరుస్తుంది

**-: జి. చెన్నకిషన్ రెడ్డి**

**కడ్తాల్, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రతి విద్యార్థి భవిష్యత్తు కలలను ఎంచుకోవాలని, అందుకు తగ్గ కృషి సాధనతో ఆ కలలను సాకారం చేసుకోవాలని ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్నకిషన్ రెడ్డి అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య ప్రతి ఒక్కరిని ఉన్నత స్థితికి చేరుస్తుందని, అప్పుడు సమాజం నుండి మన్ననలు పొందుతారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కడ్తాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్, జామెట్రీ బాక్స్, క్రేయాన్స్ లను అందజేశారు. కడ్తాల గ్రామానికి చెందిన ఎంపీటీసీ చేగూరి వెంకటేష్ మానవతా దృక్పథంతో విద్యార్థులకు ఈ సామాగ్రి సమకూర్చారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చేగూరి వెంకటేష్, డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తతో కలిసి జి. చెన్నకిషన్ రెడ్డి ఈ సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు




సత్ప్రవర్తనతో మెలిగి విద్యను అభ్యసించాలని, అంతేకాకుండా దేశభక్తి, సమాజ శ్రేయస్సు, దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతను స్వీకరించాలని సూచించారు. మహనీయుల చరిత్రలను తెలుసుకుంటూ, వారు సాధించిన విజయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు తెలిపారు. దేశ భవిష్యత్తు నేటి బాలల పైనే ఆధారపడి ఉందని, అది చిన్నతనం నుండే అవగాహన పెంచుకోవాలని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులకు 14 వేల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందజేశామని దాత చేగూరి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, గంప శ్రీను, హనుమ నాయక్, బిచ్యా నాయక్, పిప్పళ్ళ వెంకటేష్, గుడిగళ్ల లక్ష్మయ్య, సత్యం, జహంగీర్, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, లియో తరుణ్, శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజాక్, శ్యామ్మూర్తి, లైన్స్ క్లబ్ పి.ఆర్.ఓ. పాషా తదితరులు పాల్గొన్నారు.

## జీడిపల్లి హజ్రత్ ఖాజాబందె నవాబ్ ఉర్సు జాతరకు హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
టాస్క్ - సి.ఓ.ఓ మరియు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈరోజు కల్వకుర్తి మండలంలో పర్యటించారు. జీడిపల్లి హజ్రత్ ఖాజాబందే నవాబ్ ఉర్సు జాతరకు హాజరై, దర్గా వద్ద పూజ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు బాలరాజు, స్థానిక నాయకులు అంజి, కిష్టారెడ్డి, రమేష్ గౌడ్, కె.రఘు, దండిగయ్య, శ్రీశైలం, కెన్చే శ్రీశైలం, రాములు, యాదయ్య, యాదిరెడ్డి, గణేష్ చారి, భాస్కర్, వెంకటయ్య లతో పాటు ఐక్యత ఫౌండేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ మండల వివిధ గ్రామాలకు 28 పనులకు సిఆర్ఆర్ ఫండ్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 1.30 లక్షల నిధులు మంజూరు

**-గూడూరు శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ**

**కడ్తాల్, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు బీఖ్యా నాయక్ మరియు నాయకులతో కలిసి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ కడ్తాల్ మండల్ వివిధ గ్రామాలకు ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 28 పనులకు సిఆర్ఆర్ ఫండ్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు 1.30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. ప్రజా సంక్షేమ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కడ్తాల్



మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేసేందుకు తాము అన్ని విధాలుగా కృషీ చేస్తున్నామని అన్నారు. శనివారము రోజున కడ్తాల్ పట్టణంలో డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు 35 లక్షల నిధులు మంజూరైన అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు బాలరాజు, నాయకులు యాదగిరి రెడ్డి జంగీర్ అలి, సత్యం యాదవ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మండల యూత్ అధ్యక్షులు బోసురవి, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, రమేష్ నాయక్, సెవ్యా, శ్రీను నాయక్ మరియు తదితరులు ఉన్నారు.

## సీఐ వేణుగోపాల్ కు గ్రామస్థుల సన్మానం




**మాడుగుల, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల మండలంలోని పోలీస్ స్టేషన్లో కొత్తగా నియమితులైన సీఐ వేణుగోపాల్ ను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. గుడి తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ స్వప్న సురేష్, పోలీస్ స్టేషన్ ని సందర్శించి సీఐ వేణుగోపాల్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ సక్రు నాయక్, రాజు నాయక్, తిరుపతి నాయక్, మధు నాయక్, హనుమ నాయక్, పాండు నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల నర్సింహా అసంతృప్తి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణనలో ఎస్సీ ల కులగణనను సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో, ఎస్సీ ల జనాభా యొక్క సంఖ్యను తప్పుగా చూపించారని మా అభిప్రాయం," అని నర్సింహా ఉప్పుల తెలిపారు. సమితి వివరాల ప్రకారం, కులగణనలో ఒక్కరినీ క్రైస్తవులుగా నమోదు చేయకపోవడం ఖచ్చితంగా కుట్ర అని భావిస్తున్నారు. "ప్రతి ఎస్సీ వాడలో చర్చి ఉంది. ప్రతి ఆదివారం ఎస్సీ కులాల నుండి క్రైస్తవులుగా మారిన వారు చర్చికి వెళు తున్నారు. క్రైస్తవుల జనాభా ను అసలు చూపించకపోవడం వెనుక ప్రభుత్వం ఎస్సీ లకు కల్పించే ప్రతి పథకంలో అలాగే స్థానిక ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ స్థానాలకు క్రైస్తవులకు కట్టబట్టే కుట్రగా



మేము భావిస్తున్నాము," అని నర్సింహా ఉప్పుల పేర్కొన్నారు. ఏబిసీడి వర్గీకరణ విచారణ కమిటీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ ను కలసి రాజ్యాంగం లో పొందుపరిచిన 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను పరిగణలోకి తీసుకుని వర్గీకరణ లో మారిన క్రైస్తవులకు (బీసీ- సి) అవకాశం కల్పించొద్దని చేసిన విజ్ఞప్తి ను పరిగణలోకి తీసుకోకపోవడం కూడా సమితి విభేదిస్తుంది. ఈ చర్యలన్నీ హిందువులుగా జీవిస్తున్న ల హక్కులను అవకతవకలు చేసి మారిన (బీసీ- సి) క్రైస్తవులకు కట్టబట్టే కుట్రగా భావిస్తున్నాము. మళ్ళీ ఎస్సీ ల జనాభాను లెక్కించి, మారిన వారి జనాభాను దళితుల నుండి వేరు చేసి ఎస్సీ లకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని మా విజ్ఞప్తి. లేకపోతే ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నిర్వహించే పోరాటాలకు, పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది," అని నర్సింహా ఉప్పుల తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"220/33 కేవీ బౌరంపెట్ లైన్ స్ట్రింగింగ్ కారణంగా నేడు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం కలగనుంది," అని బౌరంపెట్ ఏఈ బి. సాయి కిరణ్, తెలియజేశారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు స్టెర్లింగ్ హోమ్స్, కేవీఆర్ కాలనీ, జేఎన్ఎస్ విలాస్, స్ప్రింగ్ వుడ్ విలాస్, ప్రణీత్ నేచర్ బౌంటీ, శాంబీపూర్ గ్రామం వంటి ప్రాంతాలు, అలాగే బాలాజీ వెంచర్, ఖాజీపల్లి రోడ్డు వంటి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.

## వివాహా మహోత్సవానికి హాజరైన తల్లోజు ఆచారి



**మాడుగుల, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా, మాడుగుల మండలం, దొడ్లపహాడ్ బీజేపీ యువ కార్యకర్త గజ్జ రాజేష్ గౌడ్ వివాహ మహోత్సవానికి కల్వకుర్తి నియోజకవర్గ బీజేపీ నేత మరియు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు వాల్ పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల్లో రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం కోసం ఫౌండేషన్ రూపొందించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఆరు నెలల నుండి రోడ్డు ప్రమాదాల నివారణకు ఫౌండేషన్ సభ్యులు వివిధ అంశాలపై చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ జడ్పిటిసి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనందకుమార్, సీఐ నాగార్జున, ఎస్సై మాధవ రెడ్డి, సంజీవ్ కుమార్, రమాకాంత్ రెడ్డి, మానవత ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ రమ్య సౌజన్య, ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ శరత్ వీరమల్ల, సందీప్, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిగట్ల పాఠశాలకు టెలివిజన్ విరాళంగా ఇచ్చిన మేకర్స్ అసోసియేషన్




**వనపర్తి, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"మనబడి మన బాధ్యత" నినాదంతో, ప్రభుత్వ ఉపాధ్యాయులు విజన్ మేకర్స్ అసోసియేషన్ పేరుతో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి, ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోధనకు సహకరించాలనే సదుద్దేశంతో, శుక్రవారం మద్దిగట్ల ప్రాథమిక పాఠశాలకు 43 ఇంచుల టెలివిజన్ విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాణం విష్ణు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విజన్ మేకర్స్ అసోసియేషన్ సభ్యులు నరసింహ్మారావు, శివరాజు, ఈశ్వర్, రాంబాబు, స్వామి, బంగారయ్య, భాస్కర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. విజన్ మేకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలలో డిజిటల్ బోధనను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల విద్యాసంక్షేమాన్ని మెరుగుపరచాలని మేం భావిస్తున్నాం," అని తెలిపారు.

## మృతి చెందిన నీరజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

-విద్యార్థి నీరజ్ తండ్రి హరిభూషణ్ పటేల్ ను పరామర్శించి ఓదార్చిన ఎమ్మెల్యే
-పార్టీలకతీతంగా అందరితో కలిసి పోతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్నగర్ పట్టణంలోని శాస్త్ర స్కూల్లో బుధవారం నాడు నీరజ్ అనే విద్యార్థి బిల్డింగ్ పైనుంచి దూకి మృతి చెందిన విషయం పట్టణ ప్రజలందరికీ తెలిసిందె. నిన్న గురువారం రోజు మృతి చెందిన నీరజ్ అంత్య క్రియలు నిర్వహించారు. కొన్ని అనివార్య కారణాల వలన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరు కానందువలన ఈరోజు పార్టీలను పక్కకు పెట్టి మానవతా దృక్పథంతో నీరజ్ తండ్రి అయిన షాద్నగర్ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కొరమోని హరి భూషణ్ పటేల్ ను పరామర్శించి, ఆయన కొడుకు మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. చేతికొచ్చిన కొడుకు చనిపోతే ఆ బాధ ఎవరికైనా వర్ణనాతీతమైందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పోలేపల్లి రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇబ్రహీం, పురుషోత్తం రెడ్డి, న్యాయవాది మాధవులు, ఈశ్వర్ కాలనీ ప్రవీణ్, చంద్రశేఖర్, కాంగ్రెస్ యువ నాయకుడు ముబారక్ ఖాన్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం రుషికేష్, భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ కౌన్సిల్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం


- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కొత్తూరు, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొత్తూరు మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌కు అనుగుణంగా 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని గౌరవించి, అన్ని వర్గాలకు సమ న్యాయం అందించడానికి కాంగ్రెస్ పార్టీ వర్గీకరణను చేపట్టిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం అందించడం దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన అన్నారు. 'అతి త్వరలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే బాధ్యత మా పై ఉంది. అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నాము. అతి త్వరలో సన్న బియ్యం కూడా ఇవ్వబోతున్నాము," అని వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, నందిగామ అధ్యక్షులు జంగా నర్సింహులు, నాయకులు దేవేందర్, జనిగా జగన్, ఎర్రోళ్ల జగన్, సురేందర్, ఎంపీటీసీ కృష్ణ, కుమారస్వామి, దయానంద్, రాయికల్ శ్రీనివాస్, శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే.మేఘా రెడ్డి

- ఆలయ నిర్మాణానికి రూ. 2లక్షల విరాళం అందజేత



**కొత్తకోట, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాలో ఇంత పెద్ద శ్రీకృష్ణ ఆలయం లేదని, ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన శ్రీకృష్ణ కమిటీ సభ్యులందరికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో నూతన ఆలయంలో శ్రీకృష్ణ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమ సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందజేయగలరని కోరిన ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థనకు స్పందించిన ఎమ్మెల్యే 2 లక్షల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్ అయ్య, వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , చీర్ల శేఖర్, మణిగిల్ల తిరుపతి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పెబ్బేరు మున్సిపల్ కమిషనర్



**పెబ్బేరు, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డిని వనపర్తి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## జీడిపల్లి జాతరకు హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీ సింగ్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని జీడిపల్లి గ్రామంలో ప్రఖ్యాత జాతరకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ హాజరై, దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా, కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో రమ్య హాస్పిటల్ యాజమాన్యం నిర్వహించే రోడ్ సేఫ్టీ బ్రోచర్లను ఆవిష్కరించారు. తదుపరి, 15 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ముఖ్య నాయకులు మరియు ఇతర ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారు

-తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ డిమాండ్...




**హైదరాబాద్, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : మున్నూరు కాపు సంఘం రాష్ట కమిటీ జిల్లా మండల నియోజకవర్గం గ్రామ స్థాయి అధ్యక్షులు కమిటీ అధ్వర్యములో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయాలి అని రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ఆదేశాల మేరకు కుల గణన సర్వే లో మన జనాభా లెక్కలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్కువ చేసి చూపిస్తున్నారు కాబట్టి అన్ని జిల్లాలో జిల్లా అధ్యక్షులు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రెస్ కాన్ఫరెన్స్ లో అ సర్వే ను ఇదివరకు టీ ఆర్ ఎస్ ప్రభుత్వం 23 లక్షల వరకు ఉన్నారు 18/ శాతం అని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 13 లక్షల మంది ఉన్నారు 8/ శాతం అని అంటున్నారు బి సి ల లో తెలంగాణ రాష్టము లో సుమారు 40 లక్షల పై చిలుకు ఉన్న మున్నూరు కాపులు 20 నుండి 22 శాతం వరకు ఉన్న మున్నూరు కాపుల జనాభా ఉన్న కాపు కమ్యూనిటీ రాజ్యాధికార దగ్గర వస్తున్నది అని మున్నూరు కాపులను తక్కువ చేసి చూపించినారు కాబట్టి ప్రెస్ మీట్ సమావేశాలు పెట్టి సోషల్ మీడియాలో టీవీ చానెల్స్ లలో మనకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండించాలని రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మరియు రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ నిర్ణయించింది కావున రేపటినుండి అన్ని జిల్లాలో మరియు నియోజకవర్గ స్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్ లు నిర్వహించాలని కోరుతున్నాం సోమవారం 10 తారీకు ప్రతి జిల్లా లో కలెక్టర్ ఆఫీసు ప్రజావాణి లో జిల్లా మున్నూరు కాపులు అందరు సంతకాలు చేసి కలెక్టరు లకు వినతి పత్రాలు ఇవ్వాలని కోరుతున్నాము.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# దేశంలో సమగ్ర ఈ-కామర్స్ విధానం రూపొందించరా..?



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో పేర్కొన్నారు, దేశంలో ఇప్పటివరకు సమగ్ర ఈ-కామర్స్ (ఆన్‌లైన్‌లో వస్తువులు, సేవల వ్యాపారం) విధానం లేదని, పూర్తి పర్యవేక్షణ లేక లక్షలాది చిరు వ్యాపారుల జీవనోపాధి పై ప్రభావం పడుతోందని, ఈ-కామర్స్ పూర్తి పర్యవేక్షణకు ప్రత్యేక చట్టం రూపొందిస్తారా? అని ప్రశ్నించారు. ప్రశ్నకు ప్రతిగా, కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, ఐటీ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఈ-కామర్స్ రంగం సమగ్ర చట్టపరమైన విధానాలతో నిర్వహించబడుతుందని, వినియోగదారుల రక్షణ నియమాలు పాటిస్తామని, జీఎస్టీ చట్టం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, ఎఫ్‌డీఐ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతుందని తెలిపారు. దేశంలోని చిరు వ్యాపారుల ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుందని, డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ), ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్డీసీ) ల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. డిజిటల్, ఎలక్ట్రానిక్ నెట్వర్క్‌ల ద్వారా వస్తువులు, సేవల మార్పిడికి సంబంధించిన అన్ని అంశాలు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, చిన్న, మధ్యతరహా వ్యాపారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇ-కామర్స్‌లో అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నుండి వినియోగదారుల రక్షణ చట్టం పటిష్టంగా అమలవుతోందని, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి నిరంతర ప్రక్రియ నడుస్తోందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# వారణాసిలో మహాకుంభమేళా సందడి

- గంగా హారతికి పోటెత్తిన భక్తజనం



**వారణాసి, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహాకుంభమేళా సందర్భంగా వారణాసి నగరంలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. దర్శనానికి 4–5 గంటల సమయం పడుతుండగా, భక్తులు ఎంతైనా వేచి చూసి పుణ్యతీర్థ దర్శనం చేసుకుంటున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే గంగా హారతి వీక్షించేందుకు భక్తులు ఘాట్ల వద్ద తమ స్థానాలను దక్కించుకోవడం మొదలుపెట్టారు. వేలాది మంది భక్తుల నడుమ గంగా హారతి కన్నుల పండుగగా అద్భుతంగా నిర్వహించబడింది. దివ్య దీపాలతో, ఘనమైన వేదమంత్రాల నడుమ సాగిన ఈ హారతి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. పండితులు గంగా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు హారతికి కరతాళ ధ్వనులతో అనుసంధానం చేశారు. మహాకుంభమేళా ఉత్సవాల నేపథ్యంలో వారణాసిలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండటంతో, అధికారులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు.

# మహబూబ్నగర్ జిల్లాలో ఆదివాసి రాజకీయ శిక్షణ తరగతులు



**మహబూబ్నగర్, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ ఆదివాసి గిరిజన కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ & తెలంగాణ షెడ్యూల్ ట్రైబ్స్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ విశ్లీ వత్ లింగం నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. డాక్టర్ బెల్లయ్య నాయక్, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల పర్యటన సమయంలో ఫిబ్రవరి 12, 13, 14 తేదీల్లో జరగవలసిన ఆదివాసి (గిరిజన) రాజకీయ శిక్షణ తరగతులలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక రాజకీయ ట్రైనర్ రాహుల్ బాల్ ఒబెత్ కొత్వాల్, కల్వకుర్తి తాలూకా ట్రైబల్ కోఆర్డినేటర్ కృష్ణ నాయక్, మండల నాయకులు భాస్కర్ నాయక్, దేవేందర్ నాయక్, భాస్కర్ నాయక్, శ్రీధర్ నాయక్, లచ్చిరాం నాయక్, దాశ్యనాయక్, బాలు నాయక్, గోపి నాయక్, రాజేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావుపేట ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు మండ.నరేందర్ గౌడ్ ఇటీవల ప్రమాదశాత్తు తాటిచెట్టు పైనుండి జారిపడి తీవ్ర గాయాలతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.గురువారం క్షతగాత్రుడిని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, ఉప్పరపల్లి గ్రామ అధ్యక్షులు వట్టె.తిరుపతి రెడ్డి చెన్నారావుపేట మండల కాంగ్రెస్ యువ నాయకులు వట్టె.శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు.

# ఆరాధ్య కుటుంబానికి అండగా ఉంటాం



**వెల్దండ, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని చోక్క నపల్లి గ్రామానికి చెందిన 16 ఏళ్ల ఆరాధ్య, బాలనగర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఆరాధ్య, ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకుని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు ఇతర నాయకులు రమేష్ కుటుంబాన్ని పరామర్శించి, ఆరాధ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ విజేత రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "కేసిఆర్ ప్రభుత్వంలో గురుకుల పాఠశాల విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా నిలబెట్టిన ఘనత కేసిఆర్ ది. రేవంత్ రెడ్డి మాత్రమే విద్యార్థులను శవాలుగా మారుస్తున్నారు," అని ఎద్దేవా చేశారు. గురుకుల పాఠశాలలో మానసిక ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థులకు ఆత్మస్థైర్యము పెంపొందించాలని, రెసిడెన్షియల్ గురుకుల యాజమాన్యం మీద హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, "ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రమేష్ కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని" వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మొట్ట వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొని ఆరాధ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఘోరంగా మారిన జీడిమెట్ల డిపో జంక్షన్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డిపో వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ దాదాపు ఏడాది గా పనిచేయడం లేదు. ఈ కారణంగా, రోజుకో ప్రమాదం జరుగుతున్నట్టు సమాచారం. అధికారుల నిర్లక్ష్యం వాహనదారులను తీవ్రమైన ఇబ్బందులు పాలు చేస్తోంది. వాహనదారులు, "దయచేసి ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా" అధికారులను కోరుతున్నారు. పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో, ట్రాఫిక్ సమస్యను పటిష్టంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని వాహనదారులు అంటున్నారు.

# బంగ్లాదేశ్‌లో హింసాకాండ

**- అవామీ లీగ్ నేతల ఇండ్లపై దాడులు, దోపిడీలు, గృహ దహనాలు**



**ధాకా(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
దేశవ్యాప్తంగా అవామీ లీగ్ నేతల ఇండ్లపై ఆందోళనకారులు దాడులు చేసి ధ్వంసం చేయడం, ఇండ్లను తగలబెట్టడం వంటి హిం సాత్మక చర్యలకు పాల్పడ్డారు. దేశ వ్యవ స్థాపకుడు షేక్ ముజబుర్ రహమాన్ కుడ్య చిత్రాలను నాశనం చేశారు. దాదాపు 24 జిల్లాల్లో ఇటువంటి హింసా యుత ఘటనలు చోటు చేసుకున్నాయి. మాజీ ప్రధాని షేక్ హసీనా ఆన్‌లైన్‌లో ప్రసంగించిన తర్వాత ఈ అశాంతి పెచ్చరిల్లింది. ధాకాలో అవామీ లీగ్ నేత షేక్ సలీమ్ ఇంటికి శుక్రవారం నిప్పంటించారు. షేక్ ముజబుర్ రహమాన్ నివాసానికి నిప్పంటించిన తర్వాత ఆందోళనకారులు అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి, మాజీ రోడ్డు రవాణా మంత్రి ఇళ్ళపై దాడులు చేసి, దోచుకుని, దగ్ధం చేశారు. రాజ్‌షాహిలో ఆందోళనకారుల బృందం మాజీ మంత్రికి చెందిన మూడం తస్తుల ఇంటిని తగలబెట్టింది. వందమందికి పైగా ఆందోళనకారులు మోటార బైక్‌లపై వచ్చి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు జిల్లాల్లో, ప్రాంతాల్లో ఆందోళనకారులు రెచ్చిపోయి, హింసకు పాల్పడ్డారు. బుల్డోజర్లను తీసుకువచ్చి మరీ ఇండ్లను కూల్చివేశారు. గేట్లను విరిచి, ఇండ్లల్లోకి చొరబడి, వస్తువులను చెల్లాచెదురుచేసి, చేతికి అందిన వాటిని దోచుకుని, చివరగా వెళ్ళేటపుడు ఇండ్లకు నిప్పంటించడం వంటి ఘాతుకాలకు పాల్పడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఈసీ




**ఢిల్లీ(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
: రాహుల్ గాంధీ సహా పలు రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, చేసిన సూచనలను తాము గౌరవిస్తున్నామని, వాటిపై త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ ఈ విధంగా స్పందించింది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించిన పూర్తి వాస్తవాలను, విధానపరమైన అంశాలతో కూడిన సమాధానాన్ని కమిషన్ అందజేస్తుందని తెలిపింది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు ఒక బృందంగా ఏర్పడి ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నాయని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎందరో ప్రజల ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ అక్కడి ఓటర్లను మరో కేంద్రానికి మార్చారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను తమకు ఇవ్వాలని ఈసీని కోరామని ఆయన తెలిపారు. దీని ద్వారా కొత్తగా చేరిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా తెలుస్తుందని ఆయన అన్నారు. ఎంతమంది ఓటర్లను తొలగించారో, ఎంతమందిని ఒక బూత్ నుంచి మరో బూత్‌కు బదిలీ చేశారో కూడా తెలుస్తుందన్నారు. అయితే, దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగలేదని, అందుకే ఓటర్ల జాబితాను తమకు ఇచ్చేందుకు ఈసీ ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి



**వనపర్తి, ఫిబ్రవరి 7(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
హైదరాబాద్ లో జరిగిన పలు వివాహ వేడుకలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. బి.ఆర్.ఎస్ నాయకులు మురళీ సాగర్ ఆహ్వానం మేరకు అస్కాని సుభద్రమ్మ శ్రీనివాసులు కుమారుడు ఉదయ్ సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.స్వర్గీయ మొల్గరి.బాలస్వామి రిపోర్టర్ కుమారుడు సంతోష్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.రామేశ్వరమ్మ ఊసే నయ్య,పాతపల్లవారి కుమార్తె అంజలి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అయన నిరంజన్ రెడ్డివెంట గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లమ్.తిరుమల్,స్టార్.రహీమ్ గోవిందునాయుడు,పెద్దముక్కల.రవి తదితరులు ఉన్నారు.

# హైటెక్స్‌లో కిసాన్ వ్యవసాయ ప్రదర్శన






**-పాల్గొన్న వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి,రామిరెడ్డి గోపాల్ రెడ్డి,భవాని**




**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ పట్టణంలో హైటెక్స్‌లో నిర్వహించిన కిసాన్ వ్యవసాయ ప్రదర్శనలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ఫామ్ మెకనైజేషన్ మీద ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మహారాష్ట్రకు చెందిన సగుణ బాగ్ బంజరు భూమిని సారవంతమైన భూమిగా మార్చిన విధానం అందరినీ ఆకట్టుకుంది. హైటెక్స్ హైదరాబాద్లో జరుగుతున్న కిసాన్ వ్యవసాయ ప్రదర్శన ప్రధానంగా రైతులకు, వ్యవసాయ నిపుణులకు, పరిశ్రమలకు మరియు శాస్త్రవేత్తలకు ఒక వేదికగా నిలుస్తుంది. ఈ ప్రదర్శనలో నూతన వ్యవసాయ సాంకేతిక పరిచయంతో పాటు, సేంద్రియ మరియు సహజ సాగు పద్ధతుల ప్రోత్సాహం కూడా అందిస్తున్నారు. రైతులకు మార్కెట్ లింకేజెస్ కల్పించడం ద్వారా రైతు ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు అనుసంధానం చేయడమే ప్రధాన లక్ష్యం. ఇక, వ్యవసాయ రుణాలు మరియు ప్రభుత్వ పథకాల అవగాహన కూడా ఈ ప్రదర్శనలో జరిగింది. వృక్ష సంరక్షణ, ఆధునిక సాగు విధానాలు, వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ పద్ధతులు వంటి అంశాలు కూడా ప్రదర్శనలో భాగంగా ఉన్నాయి. ఈ ప్రదర్శనలో ట్రాక్టర్లు, హార్వెస్టర్లు మరియు ఆటోమేటెడ్ వ్యవసాయ పరికరాల డెమో కూడా నిర్వహించారు. మొత్తం మీద ఈ ప్రదర్శన రైతులకు మరియు వ్యవసాయ రంగానికి పెద్దగా ఉపయోగపడే వేదికగా నిలిచింది.

# ప్రధాని మోడీని కలిసిన అక్కినేని కుటుంబం



**హైదరాబాద్:(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
అక్కినేని కుటుంబం ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీని కలిసింది. ప్రధానిని కలవడానికి నాగార్జున, అమల, కొత్త జంట నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంట్‌కు వెళ్లారు. ఈ భేటీలో వారు అక్కినేని బయోగ్రఫీపై వస్తున్న పుస్తకం గురించి చర్చించినట్లు సమాచారం. అటు, అక్కినేని కుటుంబం పార్లమెంట్ కు కూడా వెళ్లింది. వారు పార్లమెంటులో దిగిన ఫొటోలు బయటకు రావడంతో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా అవుతున్నాయి. ఇక ప్రధాని మోడీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఇటీవల దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. భారతీయ సినిమాకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు. దాంతో అక్కినేని ఫ్యామిలీ సోషల్ మీడియా వేదికగా మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.

# షోకాజ్ నోటీసులపై స్పందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
తనకింకా షోకాజ్ నోటీసులు రాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. వచ్చినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. తీన్మార్ మల్లన్న ఎవరి ముందూ మోకరిల్లడంటూ వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్ తీరు బీసీలందరికీ షోకాజ్ ఇచ్చినట్లుగా ఉంది. దేనికీ నోటీసులు? వాటిని కులగణనలో భాగమైన నాయకులకివ్వాలి. అధిష్ఠానం ఆదేశాల్ని పాటించడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. కులగణన అనేది పూర్తిగా జానారెడ్డి నివేదిక' అని ఆరోపించారు.

# యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు..!

**- 9,700 మంది తొలగింపునకు ట్రంప్ చర్యలు**

**వాషింగ్టన్:(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు కలకలంరేపుతున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివద్ధి సంస్థ' (యూఎస్ఎయిడ్)లో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు చేస్తోంది.ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది




మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఎయిడ్ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాది మంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా ద ృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివ ద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికి యూఎస్ఎయిడ్‌ను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.